క్లుప్తంగా

ప్రజలకు అండగా కాంగ్రెస్



రామన్నపేట: ప్రజల సమస్యలను తెలుసుకుని నిత్యం వారికి అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీయేనని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్, మాజీ ఎమ్మెల్యే కొండా సురేఖ అన్నారు. నగరంలోని 23వ డివిజన్‌లో కొత్తవాడలో పలువురు కాంగ్రెస్‌లో చేరగా, వారికి కండువా కప్పి పార్టీలోకి ఆదివారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పులో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

స్నేహితుడికి సన్మానం



హసన్‌పర్తి: ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర స్థాయిబోర్డు సభ్యుడు బూర సురేందర్ గౌడ్‌ను ఆదివారం సన్మానించారు. హసన్‌పర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో 1991 - 92వ ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రుల ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండల కేంద్రంలోని శుభమస్తు గార్డెన్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బొక్క కుమార్, యూసుఫ్, పవన్, మేకల రమేష్, గొరిసెట్టి శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, అష్మద్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

బోనాల పోస్టర్ల ఆవిష్కరణ



కాశిబుగ్గ: కాశిబుగ్గ 19 డివిజన్‌లో శ్రావణమాస బోనాల పండుగ పోస్టర్లను నూతనంగా ఏర్పాటైన పోచమ్మతల్లి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలత, నూతన కమిటీ అధ్యక్షుడు చింత కృష్ణ, ఉపాధ్యక్షులు గనిపాక సుధాకర్, రాగుల నరేందర్, కొండపర్తి రాములు, నీలం శ్రీనివాస్, గుర్రపు ప్రవీణ్, నల్లగొండ సుధాకర్, కుమార్, పల్లకొండ హరికుమార్, బొల్లోజు అశోక్, సత్యనారాయణ, చింత మధు, పద్మ, గంగాధర్, రాకేష్, శివ, పూజారులు రాజేందర్, లింగయ్య, సాయినాథ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

'వాగ్బాట' వార్షికోత్సవం

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వాగ్బాట యోగా అండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి మార్గం నవీన్ కుమార్ అధ్యక్షతన వాగ్బాట యోగా అండ్ వర్కర్స్ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ -303 రీజియన్ కౌన్సిలర్ తడక కుమారస్వామి హాజరై సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధు, కుమారస్వామి, రామచందర్, గాదె శ్రీశైలం, గొడిగె సాంబయ్య, సుభాష్, మోహన్, గోపాల్, ఖాన్‌సాబ్, కుమారస్వామి, కర్ణాకర్, కన్నయ్య, నవీన్‌రెడ్డి, రాంబాబు, చిన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మడికొండ: మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ తల్లి తొట్ల లచ్చమ్మ ఇటీవల మృతిచెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, నాయకులు మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, నమిండ్ల శ్రీనివాస్, 62, 63వ డివిజన్ల కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయశ్రీ రజాలీ ఆదివారం పరామర్శించారు. కార్యక్రమంలో వస్కుల శంకర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గంగుల శ్రీనివాస్‌రెడ్డి, వస్కుల నాగరాజు, పెండ్లి కృష్ణమూర్తి, గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్, బైరి లింగమూర్తి, కుర్ల మోహన్, జక్కుల సారయ్య, నీలం వేణు, కొప్పుల నవీన్‌యాదవ్, రవీందర్ పాల్గొన్నారు.

అల్లం మురబ్బాకు ఆదరణ



కాజీపేట: ఇటీవలి కాలంలో పల్లెల నుంచి మొదలు పట్టణం దాకా అల్లం మురబ్బా.. అల్లం మురబ్బా అనే మాట నిత్యం పొద్దుపొద్దున్నే వినిపిస్తోంది. ఒకప్పుడు ఎంతో ప్రాచుర్యాన్ని పొందిన ఈ ఘాటైన ఆయుర్వేద స్వీట్ అమ్మకాలు ప్రతీచోట నేడు జోరుగా సాగుతున్నాయి. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో అల్లం మురబ్బాను చిరు వ్యాపారులు విక్రయిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఘాటైన అల్లం, తియ్యని బెల్లం కలగలిపి తయారైన రుచి సుమధురంగా ఉంటుంది. ప్రతిరోజు అల్లం మురబ్బా పరగడుపున ఒక చిన్న ముక్క తింటే చాలు జీర్ణ సమస్యలు ఉన్న ఇట్టే మాయమవుతాయని ప్రజలు బలంగా నమ్ముతారు.

కార్యకర్తల కుటుంబాలకు భరోసా



కాజీపేట అర్బన్: చెక్కు అందజేస్తున్న చీఫ్‌విప్



హన్మకొండ చౌరస్తా: వస్తువులు అందజేస్తూ..

కాజీపేట అర్బన్: బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు భరోసానందించేందుకు పార్టీ సభ్యత్వంతో ప్రమాద బీమాతో ఎంతో భరోసానిస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. 31వ డివిజన్‌లోని దీన్‌దయాళ్‌నగర్‌కు చెందిన మేకల రఘుపతి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ రూ.2 లక్షల విలువగల చెక్కును ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, నాయకులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

హన్మకొండ చౌరస్తా: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 9వ డివిజన్ పరిధి కాకతీయకాలనీలోని వరద బాధితులకు ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆదివారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. వారికి సాయం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రమించారని అన్నారు. వరద బాధితులకు ప్రభుత్వంతో పాటు ప్రతిఒక్కరు సాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, బాలవికాస సేవా సంస్థ బాధ్యుడు శౌరిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ శారద, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బుద్ధభవన్ పునర్ నిర్మాణానికి భూమిపూజ

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ కుమార్‌పల్లిలోని బుద్ధభవన్ పునర్ నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈమేరకు ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై పలుగుతో మట్టి తవ్వి పునర్‌నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బుద్ధభవన్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బీఆర్.అంబేడ్కర్, కార్యదర్శి వంగాల సుదర్శన్, బుద్ధ భవన్ పునర్‌నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బీఆర్.లెనిన్, కార్యదర్శి గోకారపు శ్యామ్, కన్వీనర్ కునమల్ల జితేందర్‌నాథ్, ముఖ్య సలహాదారుడు అంకేశ్వరపు సారయ్య, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లకు తరలిన పద్మశాలి నాయకులు



వరంగల్: వాహన ర్యాలీని ప్రారంభిస్తున్న మల్లేషం



కాశిబుగ్గ నుంచి తరలివెళ్తున్న పద్మశాలీలు

వరంగల్: పద్మశాలి సమాజాన్ని విస్మరించిన రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పేందుకే చలో కోరుట్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అఖిల భారత పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు ఈగ మల్లేషం తెలిపారు. కోరుట్లలోని పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభకు వెళ్లే వాహన ర్యాలీని ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో పద్మశాలీలకు ఎమ్మెల్యే, ఎంపీ, రాజ్యసభ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘాల నాయకులు బాల్నే శరత్‌బాబు, బేతి అశోక్‌బాబు, చిప్ప వెంకటేశ్వర్లు, తాళ్ల సమ్మన్న, మండల శంకర్, బొల్లు సతీష్, బూర రమేష్, తౌటం రవీందర్, చందా మల్లయ్య, పోతన వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

కాశిబుగ్గ నుంచి..

కాశిబుగ్గ: కోరుట్లలోని పద్మశాలి రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకు 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ ఆధ్వర్యంలో కాశిబుగ్గకు చెందిన పద్మశాలీలు ఆదివారం తరలివెళ్లారు. మార్త ఆంజనేయులు, రామ రమేష్, లక్ష్మణ్, వేముల నాగరాజు, బాబు, రామ యాదగిరి, సారంగపాణి, అశోక్, సురేష్, సాంబయ్య, రంజిత్, నగేష్, మల్లేశం, చంద్రశేఖర్, ఉపేందర్ పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌ను ఓడించి తీరుతాం'



కరపత్రం అందజేస్తున్న ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

ఖిలా వరంగల్: ప్రజా సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీని ఓడించి తీరుతామని, తూర్పులో కాషాయం జెండా ఎగురవేస్తామని బీజేపీ రాష్ట్ర నేత, అర్బన్ కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు బీజేపీలో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వరంగల్ రైల్వేగేట్ ప్రాంతం శివనగర్‌లో ఇల్లిల్లు తిరుగుతూ పార్టీ కరపత్రాన్ని అందజేసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు బాకం హరిశంకర్, పిట్టల కిరణ్, వెంకట్‌గౌడ్, కొల్లూరు యోగానంద్, కందిమల్ల మహేష్, నాగరాజు, రాజు, వెంకటేష్, సోమేశ్వర్, గౌడ సదానందం, చింతాకుల నవీన్, సలీం, ఎండీ.యూనస్, పిట్టల వెంకటయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

హన్మకొండ చౌరస్తా: ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సాగంటి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో విద్యార్థులకు ఆదివారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ సహకారంతో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్ మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడుతాయని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో సాగంటి ఆర్ట్స్ అకాడమీ చీఫ్ మంజుల, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సన్మానం



ఎమ్మెల్సీకి జ్ఞాపిక అందజేస్తున్న 108 ఉద్యోగులు

హన్మకొండ అర్బన్: 108 ఉద్యోగుల వేతనాల పెంపునకు కృషి చేసిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర బీఆర్‌టీయూ అధ్యక్షుడు రాంబాబు యాదవ్ ఆధ్వర్యంలో 108 ఉద్యోగులు సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. హైదరాబాద్ కోఠిలోని డీపీహెచ్ క్యాంప్ ఆఫీస్‌లో ఆదివారం జరిగిన వైద్య ఆరోగ్యశాఖ ఔట్ సోర్సింగ్ జేఏసీ రాష్ట్ర మహాసభలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లకావత్ బాలాజీ నాయక్, రాష్ట్ర కనీస వేతనాల చైర్మన్ నారాయణ, రాష్ట్ర ఈఎస్ఐ బోర్డు మెంబర్ మారయ్య, మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్, రాష్ట్ర 102 అధ్యక్షుడు బండి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి మల్లెపూల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనానికి తరలిన బల్దియా ఉద్యోగులు



సమ్మేళనానికి బయలుదేరుతున్న ఉద్యోగులు

వరంగల్ అర్బన్: తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాద్‌లోని కర్మన్ ఘాట్ ఎక్స్‌రోడ్డు కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి పలు విభాగాల బల్దియా ఉద్యోగులు, సిబ్బంది తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో ఐటీ వింగ్, బిల్ కలెక్టర్లు, ఎలక్ట్రికల్, నీటి సరఫరా, హార్టికల్చర్, యూఎంఎస్, పబ్లిక్ హెల్త్ డ్రైవర్లు, జవాన్లు, లైన్‌మెన్లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన



ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న ఏసీపీ, ప్రతినిధులు

రామన్నపేట: శరీర, అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు అవయవ దానంపై అవగాహన కల్పించారు. ఈమేరకు అవయవ దానానికి సంబంధించిన ఫ్లెక్సీని వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీఒక్కరు అవయవ దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శరీర, అవయవ దాతల అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, సలహాదారు డాక్టర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ పీజీలో ఈడబ్ల్యూఎస్ అమలు చేయాలి

ఖిలా వరంగల్: అగ్రకులాల పేద విద్యార్థులకు మెడికల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్ల భర్తీలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) ద్వారా ఈడబ్ల్యూఎస్ 10శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన రిటైర్డ్ హెడ్‌మాస్టర్ కొడ పాండురంగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రానికి అదనపు మెడికల్ పీజీ సీట్లు కేటాయించాలని, పటిష్టంగా ఈడబ్ల్యూఎస్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మెడికల్ పీజీ సీట్లకున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పీజీ మెడికల్ సీట్లు పెంచుతూ 10శాతం ఈడబ్ల్యూఎస్ అమలు చేయాలని సూచించారు.

గీత కార్మికులకు సభ్యత్వ కార్డుల పంపిణీ

ఖిలా వరంగల్: వరంగల్ ఉర్సు కరీమాబాద్ రోడ్డులోని ఓ సంఘం కమ్యూనిటీ హాల్‌లో వరంగల్ గీత పారిశ్రామిక సహకార సంఘం వరంగల్ గ్రూప్ -1 ఆధ్వర్యంలో ఉర్సు, కరీమాబాద్, ఖిలా వరంగల్, రంగశాయిపేట గీత కార్మిక సంఘాల నేతృత్వంలో గీత కార్మికుల సమావేశం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నరేందర్ హాజరై మండల ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి గీత కార్మికులకు సభ్యత్వ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండ వెంకన్న, కల్పన, సంజయ్ బాబు, బత్తిని వసుంధర, నాగపూరి వెంకటేశ్వర్లు, పోశాల పద్మ, స్వామిగౌడ్, నాగపూరి సంజయ్, తీగల శ్రీధర్‌గౌడ్, ప్రవీణ్, పుజారి విజయ్, పొగాకు సందీప్, పోశాల శ్రీనివాస్‌గౌడ్, సతీష్ గౌడ్, హరిప్రసాద్, బత్తిని యుగంధర్‌గౌడ్, రమేష్ గౌడ్, నాగపూరి వెంకటేశ్వర్లు, కుమారస్వామి, భిక్షపతి, మండ శ్యామ్, గుడిశాల సత్యనారాయణ, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ సందర్శన

వరంగల్: వరంగల్ లక్ష్మీపురంలోని మోడల్ మార్కెట్‌ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదివారం రాత్రి సందర్శించారు. మార్కెట్‌లోని కొంత మంది కమీషన్ వ్యాపారులు షెడ్డుల నిర్మాణం చేస్తుండగా మార్కెట్ అధికారులు అభ్యంతరం చెప్పారు. ఈక్రమంలో ఎమ్మెల్యే మార్కెట్‌ను సందర్శించి ఇప్పటి వరకు నిర్మించిన షెడ్డులను పరిశీలించారు. షెడ్ల నిర్మాణంతో ఎలాంటి ఇబ్బందులు లేవని మార్కెట్ గ్రేడ్ -2కార్యదర్శి, సూపర్‌వైజర్‌కు ఎమ్మెల్యే తెలిపారు. కాగా, అక్కడే ఉన్న చిరు వ్యాపారులు తమకు మార్కెట్‌లో ప్లాట్లు రాలేదని ఎమ్మెల్యేతో చెప్పగా అర్హులకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

సంక్షిప్తంగా

ఎల్ఐసీ వరంగల్ -2 బ్రాంచ్ ఏజెంట్ల కమిటీ ఎన్నిక



వరంగల్: ఎల్ఐసీ వరంగల్ -2 బ్రాంచ్ ఏజెంట్ల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రావుల నారాయణ తెలిపారు. పోచమ్మ మైదాన్‌లోని కమ్యూనిటీ హాల్ ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా డాక్టర్ మామిడి ఈశ్వరయ్య, అధ్యక్షుడిగా సీహెచ్.వేణుకుమార్, ప్రధాన కార్యదర్శిగా డీ.సుదయ్య, కోశాధికారిగా రాజమల్లయ్య, రెసిడెన్సీ సెక్రటరీగా జీవీఎల్ఎస్.మూర్తి, ఉపాధ్యక్షులుగా కె.రవీందర్ రెడ్డి, ప్రకాశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉమామహేశ్వర్, జాయింట్ సెక్రటరీలుగా వెంకటేశ్వర్లు, యాకయ్యతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రమేష్‌బాబు, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ కృష్ణ సేవా సమితి నూతన కార్యవర్గం



హన్మకొండ అర్బన్: శ్రీరామ కృష్ణ సేవా సమితి నూతన కమిటీని నగరంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కటంగూరి సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జినుగు విష్ణువర్ధన్‌రెడ్డి, కోశాధికారిగా కొప్పు వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా తోల తిరుపతయ్య, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాసస్వామి, చింతపట్ల దేవేందర్ రావు, చిదిర అంజనీదేవి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గోరంటల స్వరూప, కార్యదర్శులుగా మూల తిరుపతిరెడ్డి, కోడెల సురేందర్‌రావు, అనంతుల కేదారి, తాడిపల్లి లక్ష్మీరావు, డైరెక్టర్లుగా మట్టెపల్లి శ్రీకాంత్, పడిదెల అనిత, బి.పార్వతిని ఎన్నుకున్నారు.

ఎన్నిక



హన్మకొండ కల్చరల్: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి ఎన్నికల్లో హనుమకొండకు చెందిన తెలంగాణ స్టేట్ సెక్రటరీ విలాసాగరం వీరస్వామిగౌడ్‌ను జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు జాతీయ అధ్యక్షుడు అయ్యప్పదాసు ప్రకటించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆదివారం వీరస్వామి గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ అధ్యక్షుడు భయాన సంతోష్‌కుమార్, జిల్లా పీఆర్వో దుశెట్టి భాస్కర్, బాలరాజు, అజయ్ రవిరాజు, వెంకన్న, భగత్‌సింగ్ పాల్గొన్నారు.

నియామకం



హసన్‌పర్తి: తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శిగా మల్లారెడ్డిపల్లికి చెందిన బయ్యగోని శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు బాషబోయిన రవీందర్ ఆదివారం ప్రకటించారు.

గోదామాధవ కేంద్రంలో పూజలు



గోదామాధవ కేంద్రంలో చంద్రారెడ్డి

హన్మకొండ కల్చరల్: హనుమకొండ వికాస్‌నగర్‌లోని గోదామాధవ ఆధ్యాత్మిక ప్రచార కేంద్రాన్ని హైదరాబాద్ సీబీఐ కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కారం చంద్రారెడ్డి కుటుంబసమేతంగా ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారిని కేంద్రం నిర్వాహకులు అరుట్ల శ్రీనివాసాచార్యస్వామి స్వాగతించారు. ఆపదుద్ధారక స్వామిని చంద్రారెడ్డి దర్శించుకున్న అనంతరం ఆయనకు తీర్థ ప్రసాదాలు, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి అర్చకులు మహాదాశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో వెన్నపురెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూతనివ్వాలి



నిత్యావసరాల కిట్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

హసన్‌పర్తి: వరద బాధిత కుటుంబాలకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు చేయూతనివ్వాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కోరారు. బాల వికాస, అమెజాన్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో గోపాలపురంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో 56వ డివిజన్‌లో బాధితులకు నిత్యావసర వస్తువుల కిట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జవహర్‌కాలనీ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు విడుదలైనట్లు వివరించారు. స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రుద్రోజు మణీంధర్‌నాథ్, ప్రధాన కార్యదర్శి లోకిని చందర్, నాయకులు రాజేష్, అభిరాం, రాజు, సందీప్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం

సీతంపేట గ్రామంలోని కాశీవిశ్వేశ్వర శివాలయం అభివృద్ధికి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే అరూరి రమేష్ రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఎంపీటీసీ సభ్యురాలు బండారి రజిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రజనీకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ రమేష్, స్థానికులు బండారి చేరాలు, మల్లారెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి



హసన్‌పర్తి: మాట్లాడుతున్న రాజేందర్‌రెడ్డి



గద్దర్‌కు నివాళులర్పిస్తున్న జేఏసీ నాయకులు

హసన్‌పర్తి: గాయకుడు గద్దర్.. ప్రజా గొంతుకని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గద్దర్ సంస్మరణ సభను హసన్‌పర్తి మండలం దేవన్నపేటలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ గద్దర్ మృతి పేద ప్రజలకు తీరని లోటన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మలి దశ తెలంగాణ ఉద్యమంలో గద్దర్ తన ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచారని గుర్తుచేశారు. మాజీ మావోయిస్ట్ నేత గాజర్ల అశోక్ మాట్లాడుతూ పాలకులు రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేశం నాయకులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, చుంచు రవీందర్, విజయ్, భాస్కర్, సందెల చిన్న, దయాకర్, రాంరెడ్డి, తోకల లక్ష్మారెడ్డి, సర్పంచ్ పూల తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ లేని లోటు తీర్చలేనిది

కాశిబుగ్గ: గద్దర్ లేకపోవడం సమాజానికి తీరని లోటని ఐఎఫ్‌టీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ అన్నారు. కాశిబుగ్గ జేఏసీ మిత్రమండలి ఆధ్వర్యంలో కాశిబుగ్గ గుడి వద్ద గద్దర్‌కు సంతాపం తెలిపారు. డాక్టర్ కొణతం కృష్ణ, ఓని భాస్కర్, ఉదయ్‌సింగ్, గంగుల ప్రణయ్, నాగరాజు గౌడ్, రమేష్, చింతకృష్ణ, పద్మ గంగాధర్, జంగం రాజనర్సయ్య, అమృత భిక్షపతి, కొనతం రాజేందర్, ఓని దినేష్, పల్లకొండ హరి, రాములు పాల్గొన్నారు.

దైవభక్తి కంటే దేశభక్తి గొప్పది



విజేతకు బహుమతి అందజేస్తున్న ఓంకారీశ్వర్

వరంగల్: దైవభక్తి కంటే దేశభక్తి ఎంతో గొప్పదని ఆదాయపు పన్ను శాఖ మాజీ చీఫ్ కమిషనర్ ఓంకారీశ్వర్ అన్నారు. దేశభక్తి సమగ్రత, ప్రత్యేక ప్రజల ఆకాంక్షపై వ్యాస రచన పోటీలను ములుగు రోడ్డు సమీపంలోని సప్త గురుధామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సమాజసేవ, దేశభక్తి గీతాలు, పరస్పర సహకారం, ప్రకృతి వైపరీత్యాల్లో సహకరించడం లాంటి పనులు చేయడం వల్ల దేశభక్తి పెంపొందుతుందని వివరించారు. అనంతరం, వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి బి.ప్రతియ, ద్వితీయ బహుమతి పి.పూజిత, తృతీయ బహుమతి వి.అశ్వినికి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపిచంద్, ట్రస్టీలు సోమ నారాయణ, రామయ్య, గందే ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్త



ర్యాలీ నిర్వహిస్తున్న కార్పొరేషన్ సిబ్బంది

దేశాయిపేట: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్‌కుమార్ జోషి సూచించారు. వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉదయం 10గంటల 10నిముషాలకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని చెప్పారు. ట్యాంక్‌ల మూతలు బిగించి ఉండాలని, వృథా నీరు నిలువ లేకుండా చూసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు, మున్సిపల్ జవాన్లు సాంబరాజు రాజు, పత్తిపాక వినయ్, ఎలుకపెల్లి శ్రీధర్, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.